# మంత్రి కొల్లు రవీంద్రను సత్కరించిన ఎమ్మెల్యే



**కావలిరూరల్, జులై 29, ప్రభాతవార్త:** కావలి నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి వివిద అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంబోత్స వాలకు మంగళవారం టిడిపి కార్యాలయానికి విచ్చేసిన రాష్ట్ర గనులు, భూగర్బవనరులు, ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్య అతిదిగ విచ్చేసిన సందర్బాన ఆయనకు ఘనస్వాగతం పలికి ఆయనను కావలి శాసనసభ్యుడు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## మున్సిపల్ కార్మికుల సమ్మె విరమణ కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్ జులై 29 ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో గత 14 రోజులుగా మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మెను పట్టణ పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ హామీ మేరకు విరమించినట్లు కమిషనర్ వై.ఓ నందన్ ప్రకటించారు. కార్పొరేషన్ కార్యాలయంలో రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కమిషనర్ నందన్ ల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మిక సంఘాల నాయకులతో మంగళవారం చర్చలు జరిపారు. ముఖ్యంగా కార్మికుల డిమాండ్లలో ప్రధాన అంశంగా ఉన్న తొమ్మిదవ డివిజన్లో కాంట్రాక్టు విధానం అమలుపై మంత్రి నారాయణ స్పష్టత ఇవ్వడంతో కార్మికులు సమ్మెను నిరవధికంగా విరమించినట్లు కమిషనర్ వెల్లడించారు. పైలెట్ ప్రాజెక్టు నిర్వహణ కోసం చేపట్టిన కాంట్రాక్టు విధానాన్ని పూర్తిస్థాయిలో రద్దుచేసి నూతన విధి విధానాలపై పునరాలోచించేందుకు త్వరలో మంత్రి నారాయణతో కార్మిక సంఘాల నాయకులు భేటీ కానున్నారని తెలిపారు. రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం, వారి ప్రయోజనాల కోసం కట్టుబడి ఉన్నామని మంగళవారం ప్రకటించారు. మున్సిపల్ కార్మికుల ఉద్యోగ విరమణ అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించే అంశాన్ని మంత్రి నారాయణ దృష్టికి తీసుకువెళ్లి, కార్మికుల కుటుంబాలకు ఆర్థిక భద్రతను కలిగిస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పారిశుధ్య నిర్వహణ పనుల కోసం కార్మికులంతా వెంటనే తిరిగి విధుల్లో పాల్గొనాలని కమిషనర్, ఎమ్మెల్యేలు కోరారు. ఈ చర్చలలో మున్సిపల్ కార్మిక సంఘాల నాయకులు మూలం రమేష్, మాదాల వెంకటేశ్వర్లు, కత్తి శ్రీనివాసులు, పెంచల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# చర్చల సఫలం సమ్మె విరమణ

## - 9వ వార్డు టెండర్ల రద్దు చేస్తామని ప్రకటించిన కమిషనర్
## - 60 నిండిన వారి వారసులకు ఉద్యోగ అవకాశాలు

**నెల్లూరు కార్పొరేషన్,జులై 29 ప్రభాతవార్త :** కార్మికులు సంఘటితంగా పోరాడి విజయం సాధించారని సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిసిన ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నేతలు. మంగళవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో కమిషనర్ తో చర్చలు జరిపి అన్ని డిమాండ్లకు సానుకూలంగా పరిష్కరిస్తామని హామీ. ఎల్లవేళలా కార్మికులకు అండగా ఉంటాం. మంత్రి నారాయణతో చర్చలు జరిపి భవిష్యత్తులో కూడా ఇబ్బందులు లేకుండా చేస్తాం అని ప్రకటించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. 9వ వార్డు టెండర్ల రద్దు చేస్తామని ప్రకటించిన కమిషనర్. కాంట్రాక్టర్ వ్యవస్థను ప్రోత్సహించం కార్మికుల యూనియన్ నేతలతో చర్చించిన తరువాత పైలెట్ ప్రాజెక్టు విధివిధానాలు రూపొందిస్తాం. సమ్మె కాలం జీతం చెల్లిస్తామని సమ్మె పోరాటంలో నమోదైన కేసులన్నీ ఎత్తివేస్తాం. రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి సమక్షంలో కమిషనర్ హామీ. 60 సంవత్సరాలు నిండిన వారి వారసులకు ఉద్యోగ అవకాశాలు విషయం మంత్రి రాగానే చర్చించి సానుకూలంగా పరిష్కరిస్తాం : రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హామీ. నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ నందన్ తో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిఐటియు నాయకులు చర్చలు జరిపారు. కీలకమైన టెండర్ల రద్దు కాంట్రాక్టర్ వ్యవస్థ లేకుండా చేయడం అనే విషయంపై ప్రధానంగా చర్చ జరిగింది. కార్మికుల కోరిక మేరకు, ఉన్న అభ్యంతరాల దృష్ట్యా 9వ డివిజన్ టెండర్ను రద్దు చేస్తున్నామని, పైలెట్ ప్రాజెక్టు అభివృద్ధి చేయాలన్న కార్మికులు యూనియన్ తో చర్చలు జరిపిన తర్వాతే విధివిధానాలు రూపొందించి అమలు జరుపుతామని హామీ ఇచ్చారు. సమ్మె కాలం జీతం చెల్లిస్తామని, సమ్మె పోరాటంలో నమోదైన పోలీస్ కేసులన్నీ ఎత్తివేస్తామని హామీ ఇచ్చారు. 60 సంవత్సరాలు నిండిన వారి వారసులకు ఉద్యోగాలు ఇచ్చే విషయం మంత్రి రాగానే చర్చ జరిపి సానుకూలంగా పరిష్కరిస్తామని రూరల్ ఎమ్మెల్యే హామీని ఇచ్చారు. అంగీకరించిన మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించారు. సమ్మె పరిష్కారానికి సహకరించి చొరవ చూపిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు యూనియన్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కమిషనర్ వై.ఓ నందన్ కార్మికులనుద్దేశించి మాట్లాడాతూ కార్మికుల యొక్క మనోభావాలను పరిగణలోకి తీసుకొని భవిష్యత్తులో ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. మంత్రి నారాయణ కూడా కార్మికుల పట్ల సానుకూలంగా ఉన్నారని అన్నారు. ఏ ఒక్కరికి పని భద్రత కు లోటు ఉండదని తెలిపారు. ఈ చర్చలలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, మున్సిపల్ వర్కర్ సీనియర్ గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్, సిఐటియు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు, రూరల్ కార్యదర్శి కే పెంచల నరసయ్య, సిఐటియు నాయకులు పి. సూర్యనారాయణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త

# కండలేరులో 26.792 టీయంసీల నీటిమట్టం



**కండలేరుడ్యాం (రాపూరు), జూలై 29, ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జళాశయంలో మంగళవారం ఉదయం నాటికి జళాశయంలో 26.792 టీయంసీల నిటిమట్టం నమెదు అయినట్లు కండలేరు ఎఇ తిరుమలయ్య తెలిపారు. జళాశయం నుండి హెడ్ రెగ్యులేటర్ ద్వారా 1983 క్యూసెక్కులు, లో లేవల్ స్యూయిస్ ద్వారా 70 క్యూసెక్కులు, చోప్పున మొత్తం 2053 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

# ఆర్థిక లోటు వున్నప్పటికి అభివృద్ధి సంక్షేమ పథకాలు : మంత్రి కొల్లు రవీంధ్ర





**కావలి రూరల్, జూలై 29, ప్రభాతవార్త** రాష్టంలో రూ. 16 వేల కోట్లు ఆర్థిక లోపు వున్నప్పటికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్టంలోని ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ముందుకు తీసుకువెల్తున్నట్లు రాష్ట గనులు, భూగర్భ మరియు ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మంగళవారం ఆయన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి, యంఎల్సీ బీదా రవిచంద్రాతో కలసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన నిర్వహించారు. తుమ్మలపెంట పంచాయితీలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సుపరిపాలనలో తోలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగుతూ కరపత్రాలను వివరించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తుమ్మలపెంట లోని పట్టపుపాళెం వద్ద రూ 42.6 లక్షల వ్యయంతో అంతర్గత సిసి రోడ్లకు, తుమ్మలపెంట పల్లిపాళెం వద్ద రూ.44 లక్షల వ్యయంతో జల జీవన్ మిషన్ కింద త్రాగునీటి వసతికి, మరియు రూ. 27.4 లక్షల వ్యయంతో సీసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఓట్లూరు వద్ద రూ.25 లక్షల వ్యయంతో సిసి రోడ్లు నిర్మాణం, రూ. 55 లక్షలతో వ్యయంతో రక్షిత మంచినీటి పథకం శంకుస్థాపనలు ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి, యంఎల్సీ బీదా రవిచంద్రలతో కలసి నిర్వహించారు. ఈ



సందర్బంగా మంత్రి కొల్లు రవింధ్ర మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన పలు హామిలలో పలు హామీలలో 95 శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే ఫించన్లను పెంచి అరియర్స్ తో పాటు ఒకే సారి ఫించన్‌దారులకు చెల్లించడం జరిగిందన్నారు. నేడు రాష్టంలో 64 లక్షల మంది ఫించన్ దారులు వున్నారని, నెలకు రూ. 4వేలు ఫించన్ ఇచ్చే ఎకైక రాష్టంగా ఆంధ్రప్రదేశ్ వుందన్నారు. తల్లికి వందనం కింద కుటుంబంలో చదువుకుంటున్న పిల్లలందరికి ఇంటర్మీడియట్ వరకు రూ. 13 వేలు వంతున చెల్లించడం జరుగుతుందన్నారు. రాష్టంలోని ఆడబిడ్డలకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చే విదంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రైతులను ఆదుకునేందుకు అన్నదాత సుఖీభవ కార్యక్రమం కింద సంవత్సరానికి రూ. 20 వేలు వంతున మూడు విడతలుగా చెల్లించడం జరుగుతుందన్నారు. మత్సకారులను ఆదుకునేందుకు వేట నిషేదం సమయంలో సంవత్సరానికి రూ. 20 వేలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆగష్టు 15వ తేది నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించేవిదంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. శాసనమండలి సభ్యులు బీదా రవిచంద్ర మాట్లాడుతూ మత్సకారుల సమస్యలు తెలిసిన వ్యక్తి మంత్రి కొల్లు రవింద్రా అని కోనియాడారు. తమ ప్రభుత్వ హయంలో మోడల్ స్కూల్ ఏర్పాటు చేయడంతో పాటు అత్యదిక నిధులతో సిసి రోడ్డు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అవసరం మేరకు అంగన్వాడీ కేంద్రాలు తీసుకురావడం జరిగిందన్నారు. గ్రామీణ సమస్యలు తెలుసుకునేందుకు మంత్రి తుమ్మలపెంటకు వచ్చారని ఆయన తెలిపారు. ప్రభుత్వం కాపుల అబ్యున్నతికి, మత్సకారుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని సమస్యలను తెలుసుకోని రాష్ట ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయా లేదా అని తెలుసుకోని పథకాలు అందని వారికి అవి అందే విధంగా చర్యలు తీసుకునేందుకు ఈ కార్యక్రమం చెప్పట్టినట్లు తెలిపారు. ఓట్టూరు అంటే తనకు ప్రత్యే అభిమానం అని ఆయన అన్నారు. ఈ రోజు సీసి రోడ్డుతో పాటు, మంచినీటిని అందించే విదంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రానున్న రోజులలో డ్రైనేజిలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని, స్మశాన వాటికకు వెల్లే రోడ్లను పూర్తిగా వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కావలి రూరల్ మండల ఆధ్యక్షులు అవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ అలేఖ్య, బీదా గిరిదర్, పలగాటి శ్రీనివాసుల రెడ్డి, అప్కాబ్ మాజీ ఛైర్మన్ పాల్ శెట్టి, నూడా మాజీ డైరెక్టర్ పాలడగు రంగారావు, మాజీ జడ్‌పిటీసి సభ్యులు నాయుడు రాంప్రసాద్, టిడిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

# గిరిజనుల జీవితాల్లో పీ4 వెలుగులు

- సర్వేపల్లిలో సత్ఫలితాలను ఇస్తున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి ప్రయత్నాలు
- బ్రహ్మదేవం కట్ట మీద గిరిజన కాలనీని (సబ్ స్టేషన్ ఎదురు) దత్తత తీసుకున్న జెమిని పామాయిల్ కంపెనీ
- దేవరదిబ్బ గిరిజన కాలనీని సెంబ్ కార్ప్ కంపెనీకి అప్పగించేందుకు సన్నాహాలు
- మిగిలిన కంపెనీలతోనూ సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడించిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**ముత్తుకూరు, జూలై 29, ప్రభాతవార్త** గిరిజనుల జీవితాలను బాగు చేసేందుకు ముందుకొస్తున్న కంపెనీలకు సోమిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ముత్తుకూరు మండలం బ్రహ్మదేవం పంచాయతీలో పర్యటించారు. జెమినీ కంపెనీ ప్రతినిధులతో కలిసి గిరిజనుల ఇళ్ల పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ బ్రహ్మదేవం పంచాయతీలో సబ్ స్టేషన్ ప్రాంతంలోని కట్టమీద గిరిజన కాలనీని సందర్శించామన్నారు. గిరిజనులకు రూ.1.80 లక్షల చొప్పున నిధులతో వైసీపీ ప్రభుత్వంలో పక్కా ఇళ్లు మంజూరు చేశారు. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు గిరిజనుల ఇళ్ల నిర్మాణానికి అదనంగా రూ.70 వేలు కేటాయించారు. గిరిజనుల ఇళ్లను రూ.2.50 లక్షల చొప్పున నిధులతో నాణ్యతగా నిర్మించాలని నిర్ణయించారన్నారు. రెండు నెలల్లోనే ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఈ గిరిజన కాలనీని జెమినీ పామాయిల్ కంపెనీ దత్తత తీసుకుందని ప్రకటించేందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. పీ4 కార్యక్రమంలో భాగంగా గిరిజనుల కాలనీలను దత్తత తీసుకోవాలని పరిశ్రమల ప్రతినిధులను కోరారు. అందరూ సానుకూలంగా స్పందిస్తున్నారు. జెమినీ కంపెనీ ఓ అడుగు ముందుకేసి బ్రహ్మదేవం కట్ట మీద గిరిజన కాలనీని దత్తత తీసుకుంది. పిల్లల భద్రత దృష్ట్యా ప్రస్తుతం గిరిజనుల నివాసం ఉంటున్న ప్రాంతంలోనే స్కూలును తాత్కాలికంగా ఇక్కడే నిర్వహిస్తామన్నారు. కొత్త కాలనీ నిర్మాణం పూర్తయిన తర్వాత పాఠశాలను అక్కడికి తరలిస్తామన్నారు. కాలనీతో పాటు స్కూలులో అన్ని వసతులు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రతి గిరిజన బిడ్డ బడికి రావాలి, బాగా చదువుకోవాలి, మంచి భవిష్యత్తు పొందాలన్నారు. గిరిజన బిడ్డల జీవితాల్లో వెలుగులు నింపేందుకు జెమినీ కంపెనీ తన వంతు సహకరిస్తుందన్నారు. అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం తల్లికి వందనం వంటి అద్భుతమైన పథకాలు అమలు చేస్తున్నా ఆధార్, రేషన్ కార్డులు లేక గిరిజనులు సద్వినియోగం చేసుకోలేక పోతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సర్వేపల్లి నియోజకవర్గంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి 2300 కుటుంబాలకు ఆధార్ కార్డులు ఇప్పించామన్నారు. ఇంకా అనేక మంది కార్డులు లేని వారు ఉన్నట్లు తెలుస్తోందన్నారు. గిరిజనులకు ఆధార్, రేషన్ కార్డులు ఇప్పించడంతో పాటు ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులు, సచివాలయ ఉద్యోగులపై ఉందన్నారు. పీ4 కార్యక్రమంలో భాగంగా ముత్తుకూరు, కృష్ణపట్నం పంచాయతీల అభివృద్ధి బాధ్యతను అదానీ కృష్ణపట్నం పోర్టు చేపట్టిందన్నారు. సెంబ్ కార్ప్ ఎస్ఈఐఎల్ కంపెనీ రూ.1.95 కోట్లతో ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన వసతులు కల్పిస్తోందన్నారు. మరో 40 ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసే ప్రయత్నంలో ఉన్నారన్నారు. దేవరదిబ్బ గిరిజన కాలనీని దత్తత తీసుకోవాలని కోరామన్నారు. కాలనీని పరిశీలిస్తామని చెప్పారు. జెమినీ కంపెనీ విజయవాడ వరదల సమయంలోనూ ఉదారంగా స్పందించిందన్నారు. రూ.2 కోట్లు విరాళం సీఎం చంద్రబాబు నాయుడికి అందజేసారు. పేదలను ఆదుకోవడంలో ముందు నిలుస్తున్న పరిశ్రమల యాజమాన్యాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు స్థానిక టిడిపి నాయకులు సతీష్ నాయుడు, కొత్తపల్లి రమేష్ శర్మ, నన్నం దీనయ్య, అల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు టిడిపి నాయకులు రాగల శివకృష్ణ. కృష్ణపట్నం దేవస్థానాలు ఛైర్మన్ శ్రీనివాసులు మామిడాల, మైనార్టీ నాయకులు ఆలీ ముత్తు, విష్ణువర్ధన్ రామ తదితరులు పాల్గొన్నారు.

# సంగంలో వేరుశనగ గానుగ మిల్లు దగ్ధం



**సంగం జులై 29 ప్రభాతవార్త** సంగం మండలంలోనిలోని పల్లిపాళెం వద్ద వెంకట రమణయ్య అనే వ్యక్తికి సంబందించిన వేరు శనగ గానుగ మిల్లుదగ్ధమైంది. అర్ధరాత్రి మిల్లులో మంటలు వస్తుండడంతో స్థానికులు యజమానికి సమాచారం అందించారు. మిల్లు వద్దకు చేరుకొని స్థానికులతో కలిసి యజమాని వెంకటరమణయ్య మంటలను అదుపులోకి తీసుకొని వచ్చారు. మిల్లులో యంత్రాలు, వేరిశనగపప్పు, మిల్లుకి సంబందించిన పలు

## 10 లక్షల ఆస్తినష్టం

సామాన్లు పూర్తిగా దగ్ధం అయ్యాయి. 10 లక్షల రూపాయాలు ఆస్తి నష్టం వాటిల్లింది. ఇదిప్రమాదవశాత్తు జరిగినది కాదని ఎవరో కావాలని తగల పెట్టారని యజమాని ఆరోపిస్తున్నారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# జగన్ పర్యటనకు పటిష్ట భద్రత ఏర్పాట్లు

## ఇన్‌ఛార్జ్ ఎస్పీ ఏ ఆర్ దామోదర్ వెల్లడి



**నెల్లూరు క్రైమ్, జూలై 29, ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 31వ తేదీన జిల్లా పర్యటనకు విచ్చేయనున్న సందర్భంలో పూర్తిస్థాయి భద్రత ఏర్పాట్లు చేసినట్టు ఇన్‌ఛార్జ్ ఎస్పి ఏ ఆర్ దామోదర్ వెల్లడించారు. భద్రతా పరంగా జడ్ ప్లస్ కేటగిరీ సెక్యూరిటీ ఏర్పాటు చేసినట్లు అయన తెలిపారు. ఈ పర్యటనకు సంబంధించి తీసుకున్న భద్రతా చర్యలపై మంగళవారం స్థానిక ఉమేష్ చంద్ర సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ వివరించారు. ఆయన మాట్లాడుతూ హెలిప్యాడ్‌కు అనుమతులు కూడా జారీ చేయడం జరిగిందన్నారు. మాజీ సీఎంకి పూర్తి స్థాయి జడ్ ప్లస్ భద్రత కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు చెముడుగుంట హెలిప్యాడ్ వద్దకు చేరుకుని, అక్కడి నుంచి మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని నెల్లూరు సెంట్రల్ జైల్లో ములాకత్ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం, నెల్లూరు టౌన్‌లోని మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి నివాసానికి వెళ్లి కలవనున్నట్లు పేర్కొన్నారు. ఈ పర్యటనలో ఎటువంటి ప్రజా సమావేశాలు నిర్వహించడం లేదని నిర్వాహకులు స్పష్టం చేసినందున తగిన భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజా సభలకు ఎటువంటి అనుమతి కోరలేదని, తాము కూడా ఇవ్వలేదని స్పష్టం చేశారు. సెంట్రల్ జైలు హై రిస్ట్రిక్టెడ్ ఏరియా కావడంతో కేవలం అధికారిక అనుమతులు కలిగిన వారికే ప్రవేశం కల్పిస్తామని తెలిపారు. ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. ప్రస్తుతం పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉన్నందున ఊరేగింపులు, సభలు, బైక్ ర్యాలీలు, రోడ్‌షోలు నిర్వహించడానికి అనుమతులు ఇవ్వలేదని చెప్పారు. రెచ్చగొట్టే నినాదాలు, బ్యానర్లు, ఫ్లకార్డులు వాడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లాడ్జీలు, చెక్‌పోస్టులు, వాహనాల తనిఖీలు చేపడుతున్నట్టు తెలిపారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు నాయకులు, ఆర్గనైజర్లు, ప్రజలు పోలీసులతో సమన్వయంగా వ్యవహరించాలని కోరారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటులో భాగంగా ట్రాఫిక్ పరంగా అన్ని భద్రతా సెక్టార్‌లను కవర్ చేస్తున్నామని, రూట్ భద్రతను కూడా పటిష్టం చేశామని తెలిపారు. పూర్తి స్థాయి యాక్సెస్ కంట్రోల్‌తో విధులు నిబద్ధతతో నిర్వర్తించాలని అధికారులకు సూచించారు.

## పాఠశాలలో ఆర్వోప్లాంట్‌ను పునరుద్ధరించిన మాలేపాటి భానుచందర్



**దగదర్తి, జులై 29, ప్రభాతవార్త :** దగదర్తి మండల ప్రాంతమైన వెలుపోడు గ్రామానికి చెందిన పాఠశాలకు సంబంధించిన ఆర్వో ప్లాంట్‌ను పునరుద్దరించిన మాలేపాటి భానుచందర్. గత మూడు సంవత్సరాల నుండి దగదర్తి మండలం వెలుపోడు ప్రాథమికోన్నత పాఠశాలలో నీటిని శుద్ధి పరిచే ఆర్వో ప్లాంట్ చెడిపోయి పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు తాగునీటికి అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్న తరుణంలో మాజీ ఇరిగేషన్ బోర్డు డైరక్టర్ మాలేపాటి రవీందర్ నాయుడు కుమారుడు దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మాలేపాటి భాను తన సొంత నిధులతో ఆర్వో ప్లాంట్‌ను మరమ్మత్తులు చేయించి తాగునీటి సమస్య లేకుండా చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు మాలేపాటి భానుకి ధన్యవాదాలు తెలియజేశారు. ఇదే విధంగా తమ పాఠశాల మౌలిక వస్తువుల కల్పనలో ఎల్లప్పుడూ చొరువ చూపించే మాలేపాటి వంశానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**దగదర్తి, జులై 29, ప్రభాతవార్త :** దగదర్తి గ్రామానికి చెందిన మారుపూడి భాస్కర్ అనే వ్యక్తి సున్నబట్టి రాచర్లపాడు హైవే రహదారి మార్గమధ్యంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన నాడు బంధువులు చెప్పిన సమాచారం మేరకు మృతుడు భాస్కర్ బోగోలు మండలం నాగులవరం గ్రామ పంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్నాడు. సోమవారం రాత్రి దగదర్తి నుంచి రాచర్లపాడు మోటార్ బైక్‌పై బంధువుల నివాసానికి వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగిందని, కొన్ని రోజుల కిందట భాస్కర్ కుమారుడు ట్రైన్ ప్రమాదంలో మృతి చెందాడని ఇప్పుడేమో భాస్కర్ చనిపోవడం ఎంతో బాధాకరంగా ఉందని బంధువులు తెలిపారు. దగదర్తి పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై జంపని కుమార్ దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు.

## కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త వహించండి




**నెల్లూరు, జులై 29, ప్రభాతవార్త-వైద్యం :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నిర్వహిస్తున్న డెంగ్యూ మాసోత్సవాలు చివరి దశకు చేరుకున్నాయి. నెల రోజుల పాటు కీటక జనిత వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత, దోమల వలన వ్యాప్తి చెందుతున్న జ్వరాలు తదితర అంశాలపై ప్రజలను చైతన్యం చేసిన వైద్యాధికారులు, వ్యాధులు ధరిచేరకుండా ఆరోగ్యవంతమైన జీవనం గడపాలని ప్రజలకు సూచించారు. మంగళవారం నెల్లూరులోని





సుబేదారుపేట సచివాలయ పరిధిలో ఉన్న రంగనాయకులపేట పీఎంఆర్ హైస్కూల్లో, సహాయ మలేరియా అధికారి వి.నాగార్జునరావు పాల్గొని కీటక జనిత వ్యాధులు, సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఫ్రైడే డ్రైడే ఆవశ్యకత, దోమలలోని రకాలు, వాటి ద్వారా వచ్చే వ్యాధులు, వాటి నివారణ మార్గాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డెంగ్యూ, చికెన్ గునియా వ్యాధుల లక్షణాల గురించి నివారణ మార్గాల గురించి వివరించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందితో వేపాకు పొగక దోమలకు సెగ, చిన్న దోమలు, పెద్ద జబ్బులు, దోమ తెరలు వాడండి దోమ కాటును నివారించండి అంటూ డెంగ్యూ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యురాలు, పి.హైమావతి, ఇతర ఉపాధ్యాయులు, ఎస్‌యుఓయుఎల్ బి నెల్లూరు ఇ.శాంసన్‌బాబు, ఆరోగ్యసహాయకుడు ఎస్‌కే సుభాన్ భాష, ఏఎన్ఎం ఐ.ప్రతిమారాణి, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## మాదన్నగారిపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు



**కలువాయి జులై 29 ప్రభాతవార్త :** మండలంలోని మాదన్న గారిపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించగా ఈకార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణా పాల్గొన్నారు. ముందుగా గ్రామానికి వచ్చిన శాసనసభ్యులకు నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్బ ంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కురుగొండ్ల మాట్లాడుతు రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు పాటు పడుతున్నారని ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అభివృద్ధి పనులను ప్రజల దృష్టికి తీసుకొని వెళ్ళాలనిఆయన అన్నారు. గ్రామంలో నూతనంగా వేసిన సిమెంట్‌రోడ్డును గోకులం షెడ్డును ప్రారంభించారు. ఇంటింటికి వెళ్ళి కరపత్రాలను ప్రజలకు అందజేసి వారితో మాట్లా డారు. నియోజకవర్గ పరిశీలకులు జన్ని రమణయ్య, నాయకులు గోనుగుంట వెంకటేశ్వర్లు నాయుడు, చల్లా రఘురామిరెడ్డి, గడ్డం కిషోర్‌రెడ్డి, చల్లా బుజ్జిరెడ్డి, పీర్ల సోమయ్యయాదవ్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు, మన్నేటికోటలో పొలం పిలుస్తోంది




**ఉలవపాడు, జులై 29, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలంలోని ఆత్మకూరు, మన్నేటికోట రైతు సేవ కేంద్రం పరిధిలో మండల వ్యవసాయాధికారి డి.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులందరికి ఖరీఫ్‌లో పంటల యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులైన రైతులందరూ తమ బ్యాంకు ఖాతాలకు ఆధార్‌తో(ఎన్‌పీసీఈ) మ్యాప్ చేపించుకోవాలని అన్నారు. మండలంలో 183 మంది రైతులకు మ్యాప్ కాలేదని, అలా మ్యాప్ కాని రైతులందరి అన్నదాత సుఖీభవ పడదని తెలియజేశారు. రైతులందరూ తమ రైతు సేవా కేంద్రాలలో సంప్రదించాలని తెలియజేశారు. రైతులందరూ తమ పంటలను ఈ క్రాప్ తప్పనిసరిగా చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది, అజయ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి: ఎంపిడిఓ



**అనంతసాగరం, జులై29,ప్రభాతవార్త :** ఆత్మకూరులో నిర్వహించబోయే జాబ్‌మేళాను యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని అనంత సాగరం మండల అభివృద్ధి అధికారి పి.ఐజాక్‌ప్రవీణ్ మంగళవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహించి ఆత్మకూరులోని ఆంధ్ర ఇంజనీరింగ్ కాలేజీలో ఆగస్ట్ 1,2 తేదీల్లో నిర్వహించబోయే జాబ్‌మేళాలో 70కంపెనీల బాధ్యులను పిలిపించి దాదాపు 4వేల మందికి వివిధ స్థాయి ఉద్యోగాల్లో ఆత్మకూరు నియోజకవర్గ యువతకు ఉపాది కల్పించాలనే సంకల్పంతో జాబ్‌మేళా నిర్వహణకు విస్తృత ప్రోత్సాహం అందజేస్తున్నారనారు. కావున నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 18నుండి35 సంవత్సరాల మధ్య వయసు కలిగిన వారు అర్హతను బట్టి సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ ఐజాక్‌ప్రవీణ్ కోరారు.

## కండలేరులో 26.792 టీయంసీల నీటిమట్టం



**కండలేరుడ్యాం(రాపూరు),జూలై29ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జలాశయంలో మంగళవారం ఉదయం నాటికి జలాశయంలో 26.792 టీయంసీల నిటిమట్టం నమెదు అయినట్లు కండలేరు ఎఇ తిరుమలయ్య తెలిపారు. జలాశయం నుండి హెడ్ రెగ్యులేటర్ ద్వారా 1983 క్యూసెక్కులు, లో లేవల్ స్ల్యూయిస్ ద్వారా 70 క్యూసెక్కులు,చోప్పున మొత్తం 2053 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## ఆటో బోల్తా ఏడు మందికి గాయాలు



**చేజర్ల జులై 29 ప్రభాతవార్త :** చేజర్ల మండలం పడమటి కండ్రిక వద్ద మంగళవారం ఆటో బోల్తా పడిన సంఘటనలో ఏడు మంది ప్రయాణికులకు గాయాలు అయ్యాయి. బుజిబుజి నెల్లూరుకి చెందిన ఒ కుటుంబం ఆటోలో దాచూరులోని నాగారప్పమ్మ గుడికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. స్థానికులు వెంటనే స్పందించి 108కి సమాచారం ఇవ్వడంతో అంబులెన్స్ గాయపడిన వారిని పొదలకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ రోడ్డు మరమ్మత్తులు చేయించాలని కోరుతున్నారు.

## బోధన విద్యార్థులలోని అంతర్గత నైపుణ్యాలను సామర్థ్యాలను వెలిగి తీసే విధంగా ఉండాలి



**ఉదయగిరి, జులై 29, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి మండల విద్యాశాఖాధికారి-2 తోట శ్రీనివాసులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉదయగిరి పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి తరగతి గదులలో విద్యార్థుల గణిత విషయ సామర్థ్యాలను పరిశీలిస్తూ బోధన విద్యార్థులలో ఉల్లాసం ఆసక్తి రేకెత్తే విధంగా ఉండాలని, బోధన ద్వారా విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న సామర్థ్యాలను నైపుణ్యాలను వెలికి తీసే విధంగా ఉండాలని తెలియజేశారు. గణిత విషయంలో పెంచడంలో, భాగించడంలో అసాధారణ ప్రతిభ చూపుతున్న ఏడవ తరగతి విద్యార్థి షేక్ రెహాన్‌ను అభినందించారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, జూలై 29 ప్రభాతవార్త:** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం ప్రాత: కాలమునే స్వామివారికి నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదా యబద్దంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకిషోర్ స్వామి, ఫణీంధ్ర స్వామి, భక్తులు ఉన్నారు.


## బంగారు కుటుంబాలను గుర్తించండి

**- వారికి వైద్య సేవల్లో ప్రాధాన్యతనివ్వండి**



**నెల్లూరు, జులై 29, ప్రభాతవార్త-వైద్యం :** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా, పేదరిక నిర్మూలన కోసం చేపట్టిన పీ-4 కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని వైద్యులు, సిబ్బంది కృషి చేయా లని డీఎంఅం డ్‌హెచ్‌ఓ వి.సుజాత పేర్కొన్నారు. నెల్లూరులోని డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాల యంలో ఆమె ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడారు. పీ-4 కార్యక్ర మంలో భాగంగా గుర్తించిన బంగారు కుటుం బాలకు వైద్యరంగ సేవలు అందించడం ఎంతో ముఖ్యమన్నారు. డాక్టర్లు, స్టాఫ్ నర్సులు ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల ద్వారా పేద రోగులు, కుటుంబాలకు ఆరోగ్య సంరక్షణ, ముందస్తు జాగ్రత్తలు ప్రత్యేకంగా తెలియజెప్పాలని సూచిం చారు. అవగాహనతో ముందుకొచ్చి వీలైతే మార్గదర్శకులుగా కూడా బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవచ్చని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశాల మేరకు బంగారు కుటుంబాలను గుర్తించడంతో పాటు వారికి అవసరమైన వైద్య సేవలు అందించడంలో తమ వంతు పాత్రను పోషించాల్సిన ఆవశ్యకత ఉందని వైద్యులు, సిబ్బందికి సూచించారు.

## విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు పంపిణీ



**మర్రిపాడు, జులై29,ప్రభాతవార్త :** మర్రిపాడు మండలంలోని చుంచులూరు ఉన్నతపాఠశాలలో గత సంవత్సరం జరిగిన 10వ తరగతి ఫలితాల్లో మొదటి 5స్థానాలు సాధించిన లహరి, సమీరా, చరణ్, కీర్తి, శృతి లకు గ్రామానికి చెందిన కీ.శే.వేమన ఓబయ్య-జయరత్నమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు శ్యాంప్ర సాద్, సురేష్, కృష్ణకిషోర్‌లు వరుసగా 10వేలు, 8వేలు, 6ఆరువేలు, 5వేలు,4వేల రూపాయలను ప్రోత్సా హక బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థులకు రుచికరమైన విందు భోజనాన్ని ఏరత్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించేందుకు వారిలో పోటీతత్వం పెంచేందుకు దాతలు ముందుకు వచ్చి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదుపురస్కారాలు అందజేయడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాశాఖాధికారి జొన్నా సత్యనారాయణ, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కలిశెట్టి వెంకటరమణయ్య, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మెన్ రమణయ్య, గ్రామానికి చెందిన తంగేడుపల్లి సుబ్బయ్య, ఉపాధ్యాయులు వెంకటరమణయ్య, పెంచలరావ్, బాలాజీ, తిరుపాలు, రహీమ, కలిశెట్టి రాజేంద్రకుమార్, సునీత, యలగాల శ్రీనివాసులు, విద్యార్థులు , వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మద్యం అమ్మకాలపై చర్యలు తీసుకోవాలి



**ఆత్మకూరు, జులై29,ప్రభాతవార్త :** ఆత్మకూరులో నిబంధ నలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని వాటిపై చర్యలు తీసుకోవాలని మంగళవారం ఆత్మకూరు ఆర్‌డిఓ కార్యాలయంలో ఐద్వా, సిఐటియు,సిపిఎం నాయ కులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ పట్టణంలో మద్యం అమ్మకాలు నిబంధనలకు విరుద్ధ ంగా జరుగుతున్నాయని కానీ ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవడంలో అలసత్వం వహిస్తున్నారన్నారు. ఇకనైనా నియంత్రణ లేనిపక్షంలో ఆందోళనా కార్యక్రమాలను చేపడతామన్నారు. కావున అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ఐద్వా నాయకులు గుల్జార్‌బేగం,లక్ష్మమ్మ, సిఐటియు నాయకులు జి.శివప్రసాద్, నాగయ్య, శ్రీహరి, సిపిఎం నాయకులు దేవిడ్‌రాజు, మహిళలు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి టిడిపి కృషి



**నెల్లూరు రూరల్, జూలై 29, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. టిడిపి నేతలు ముందుండి గ్రామాల్లో నేరుగా వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పరిష్కార మార్గాలను సూచిస్తున్నారు. ఈ మేరకు నేటి ఉదయం నెల్లూరు రూరల్ పరిధిలోని దేవరపాలెం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు కొనసాగుతోంది. రెవెన్యూ సమస్యలేని నియోజకవర్గంగా నెల్లూరు రూరల్‌ను తీర్చిదిద్దడం మా లక్ష్యమని టిడిపి నాయకుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలిపే అవకాశం ఈ సదస్సుల ద్వారా లభిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్, ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంచార్జ్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ జలదంకి సుధాకర్, జడ్పీ కోఆప్షన్ మెంబర్ అల్లాబక్షు, మండల కోఆప్షన్ మెంబర్ మీరా మోహిద్దీన్, టిడిపి నాయకులు కుర్రా పద్మాకర్ రెడ్డి, వేమిరెడ్డి నారాయణరెడ్డి, తాడిపర్తి బాబు, కుర్రా శ్రీనివాసులు రెడ్డి, నాతా వెంకటేశ్వర్లు, తాడిపర్తి వెంకటేష్, రెవెన్యూ సిబ్బంది డిప్యూటీ తహసీల్దార్ నాజర్, ఆర్.ఐ. శివ, వీఆర్వో ముని బాబు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులకు రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ఈ అవకాశాన్ని పూర్తిగా ఉపయోగించుకోవాలని నేతలు పిలుపునిచ్చారు. 9 రోజుల పాటు 18 గ్రామాల్లో ఈ సదస్సులు నిర్వహించనున్నట్టు తెలిపారు.

## పోలంగారిపల్లి కూడలి వద్ద జంక్షన్ ఏర్పాటు చేయాలి

### 12 గ్రామాల ప్రజల ఆందోళన



**సీతారామపురం జులై 29 ప్రభాతవార్త :** ఉదయగిరి మీదుగా కావలి వరకు నూతనంగా నిర్మించిన 167 బిజి జాతీయ రహదారి మార్గమధ్యంలోని పోలంగారిపల్లి కూడలి వద్ద నేషనల్ హైవే జంక్షన్ ఏర్పాటు చేయాలని పోలంగారి పల్లి చుట్టుపక్కల సుమారు 8 గ్రామాల ప్రజలు మంగళవారం పోలంగారి పల్లి వద్ద జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆందోళన చేపట్టిన ప్రజలు మాట్లాడుతు జాతీయ రహదారి నిర్మాణ పనులు ప్రారంభంచినప్పటి నుండి అనేక ప్రమాదాలతో పలువురు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల కంటే ఎత్తులో జాతీయ రహదారి నిర్మించడం రోడ్డుకి ఇరువైపుల డ్రైనేజి కాలువలు లేక పోవడం వర్షపు నీరు నేరుగా ఇండ్లలోకి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం గ్రామాల వద్ద రోడ్లపై విద్యుత్ లైట్లు ఏర్పాటు చేసి సూచిక బోర్డులను ఏర్పరచాలని అన్నారు. అదే విధంగా పోలంగారిపల్లి గ్రామం వద్ద జాతీయ రహదారి నుండి పక్క గ్రామాలలోకి వెళ్ళే క్రాస్‌రోడ్డుపై ప్రమాద హెచ్చరికల గుర్తులను ఏర్పాటు చేయాలని నిరసన చేపట్టారు. ఈకార్యక్రమంలో నాయకులు చింతల శ్రీనివాసులు, ముత్తూరు వెంకటసుబ్బయ్య, సుమన్, తోకల రామచంద్రయ్య, 12 గ్రామాల ప్రజలు ఆందోళన చేపట్టారు.

## అభివృద్ధి సుపరిపాలనలో టపాతోపు గిరిజనులకు మహర్దశా




**కొడవలూరు, జులై 29, ప్రభాతవార్త:** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చొరవతో త్రాగునీరు బోరు ఏర్పాటు చేశారని మండల ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు తువ్వార ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి త్రాగునీటికి అనేక కష్టాలు పడుతున్న నైపద్యంలో, గ్రామస్తులు గత పరిపాలికులకు సమస్యను తెలియజేయడం జరిగింది. ఎవరు పట్టించకపోవడంతో నూతనంగా వచ్చిన స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి గ్రామ గిరిజనులు సమస్యలు తెలపగా వేగవంతంగా త్రాగునీరు సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు చేసినట్లు తదుపరి బోరు ఏర్పాటు పరిష్కారం చేయడం జరిగిందన్నారు.

## విద్యార్థుల శాతాన్ని పెంచేలా దృష్టి సారించాలి



**కోవూరు, జూల29 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యా ర్థుల సంఖ్యను ఘననీ యంగా పెంచేలా ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు పంచాయతీ జిల్లా పరిషత్‌న్నత పాఠశాల మంగళ వారం ఆమె ఆకస్మికంగా పరిశీలన చేపట్టారు. తదితర ప్రాంతాల్లో ఉన్న పాఠశా లలను శనివారం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భ ంగా ఆమె మాటా ్లడుతూ ప్రస్తు తం ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో ప్రభుత్వం నాణ్యమైన సన్నబియ్యం అందిస్తుందని, ఎక్కువమంది విద్యార్థులు ఈ భోజనాన్ని తింటున్నారన్నారు. ముఖ్యంగా ఏజెన్సీలు పరిశుభ్రమైన వాతావరణంలో వంట చేసి నిర్దేశించిన మెనూను తప్పక అందజేయాలన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు సాగుతుందన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ఏజెన్సీలు దృష్టి పెట్టాలన్నారు.. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

## పేదల ఆకలి తీరుస్తున్న ఆదర్శ దంపతులు



**కావలిరూరల్, జులై29, ప్రభాతవార్త:** నెల్లూరు పట్టణ నివాసులైన కె శ్రీనివాసరావు, ఎన్‌సి లలిత దంపతులు మంగళవారం వారి కుమారుడు కీర్తిసేషులు జైసాయిరామ్‌భావన్ జ్ఞాపకార్ధంగ సం యుక్త నేవాసంస్థ వ్యవస్థాప అద్యక్షుడు గంగ పట్నం సురేంద్రద్వార కావలి పట్టణ పరిస రప్రాంతమైన బుడంగుంట గిరిజన కాలనీలోని పేదలకు అన్నదానం చేశారు. ఈసందర్భంగ సురేంద్ర మాట్లాడారు. నేటి దాతలు శ్రీనివాసరావు, లలిత దంపతులు వారి కుమారుడు జైసాయిరామ్‌భావన్ వారికి దూరమైన 29వ తేదీన ప్రతినెల ఎక్కడో ఒకచోట పేదలకు సేవలందిస్తున్నారని అన్నారు. అందులో భాగంగనేడు బుడంగుంటలో పేదలకు అన్నదానం చేశారన్నారు. ఇటువంటి దంపతులను ఆదర్శంగ తీసుకొని అవకాశం వున్నచోట పేదలకు సేవచేయాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగ దాతలకు సంయక్తసేవాసంస్థ కృతగ్నతలు తెలిపారు. వారి కుమారుడు జైసాయిరామ్‌భావన్ ఆత్మకు శాంతిచేకూరాలని ఆభగవంతుని ప్రార్దిస్తున్నామని అన్నారు.

## మత్తు పదార్థాల అనర్ధాలపై అవగాహన కార్యక్రమం



**వింజమూరు, జులై 29, ప్రభాతవార్త :** వింజమూరులోని శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల నందు స్థానిక పోలీసు హౌస్ ఆఫీసర్ వీర ప్రతాప్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల అనర్ధాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ బి.జయంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్సై వీర ప్రతాప్ మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలను అలవాటు చేసుకోవడంతో చిన్న తనంలోనే తన జీవితాలను నాశనం చేసుకోవాల్సి వస్తుందని తెలిపారు. ప్రస్తుతం గంజాయి పాన్ పరాగ్ గుట్కా తదితర పొగాకు ఉత్పత్తులను వినియోగిస్తూ తమ జీవితాలను పణంగా పెట్టవలసి వస్తుందని తెలిపారు. సాధ్యమైనంత మేర సాత్విక పదార్థాలను తీసుకొని ఆఓగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. అదే విధంగా బాలికల పట్ల ఏ విధంగా వ్యవహారించాలో తెలిపారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అనగా బాలికలను ఎక్కడ తాకాలో ఎక్కవ తాగకూడదు అనే విషయాలను స్పష్టంగా తెలియజేశారు. బాలికలు కూడా తమ సంరక్షణను దృష్టిలో ఉంచుకొని వ్యవహారించాల్సిన అవసరం ఉందన్నారు. విచ్చలవిడి తనం పనికిరాదన్నారు. పాఠశాలలకు కానీ కళాశాలలకు కానీ వచ్చే బాలికలు కేవలం విద్యపైనే దృష్టిని కేంద్రీకరించి ఇతర ఆలోచనలకు తన మనసులో చోటు ఇవ్వకుండా జాగ్రత్తగా వ్యవహారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుత ఆకర్షణ వాతావరణానికి అలవాటు పడి తమ జీవితాలను బలి చేసుకోవద్దన్నారు. మత్తు పదార్థాలు సేవించడం వలన ఇబ్బందుల గురి కావాల్సి వస్తుందని తెలిపారు. అలాగే కళాశాలలో ర్యాగింగ్ చేయడం గాని ర్యాగింగ్ ను ప్రోత్సహించడం కానీ నేరమని తెలిపారు. ఆ విధంగా నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తించినట్లయితే చట్టపరమైనటువంటి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే విద్యార్థులు వాహనాలను ఉపయోగించేటప్పుడు రోడ్డు నియమాలను పాటిస్తూ ప్రమాదాలకు గురి కాకుండా ఉండాలన్నారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించి తమ ప్రాణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కలిగి ఉండాలన్నారు. మనం చేసే నిర్లక్ష్యం వలన ఎదుటివారి ప్రాణాలు కూడా పోయే అవకాశం ఉంటుందన్నారు. ఇలాంటి సూచనలు పాటిస్తూ విద్యార్థినీ, విద్యార్థులు కలిసిమెలిసి సోదరీ సోదరుల వలె తమ విద్యాభ్యాసాన్ని కొనసాగించి తమ జీవితాలను ఉత్తమమైనటు పద్ధతిలో ఉండే విధంగా మలుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కావున విద్యార్థులు ఇప్పటి నుండే మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా స్వచ్ఛమైన జీవితాన్ని గడుపుతూ తమ జీవితాలను బంగారుమయం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, కళాశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**వింజమూరు, జులై 29, ప్రభాతవార్త :** వింజమూరు తిరుమల నగర్‌లో వేంచేసి ఉన్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వ రస్వామి ఆలయంలో శ్రావణమాస మంగళవారాన్ని పురస్కరిం చుకుని ఆలయంలో జరుగుతున్న పూజా కార్యక్రమాలలో వింజమూరులోని ప్రముఖ విద్యాసంస్థల డైరెక్టర్ మద్దూరు గోపాల్‌రెడ్డి, ఆర్యవైశ్య ప్రముఖులు ప్రముఖ వ్యాపారవేత్త కొండా వెంకట ప్రసాద్‌లు పాల్గొన్నారు. ముందుగా ఆలయ అర్చకులు తిరుమల చార్యులు శాలువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి అవసరమైన పలు అంశాలను ఆలయ అర్చకులు వీరి దృష్టికి తీసుకువచ్చారు. వారు ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామని తెలియజేశారు. తిరుమల నగర్‌లోని స్వామిని దర్శించుకున్న తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్న అనుభూతిని పొందామని సాక్షాత్తు తిరుమల వెంకటేశ్వస్వామి ఇక్కడికి వచ్చాడా అన్నంత అద్భుతంగా ఉందని తెలిపారు.

## మాజీ ముఖ్యమంత్రి పర్యటనను జయప్రదం చేయండి




**బిట్రగుంట జులై 29 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ నెల 31 న నెల్లూరుకు వచ్చే కార్యక్రమంను జయ ప్రదం చేయాలని మండల వైసీపీ కన్వీనర్ మద్ది బోయిన వీరరఘు పిలుపునిచ్చారు. మండలపార్టీ కార్యాలయం లో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్రమ కేసులో అరెస్టై నెల్లూరు సెంట్రల్ జైల్లో ఉన్నటువంటి మాజీ మంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి పరామర్శించిన అనంతరం ఇటీవల తెలుగుదేశం గుండాల చేతిలో ధ్వంసం కాపాడినటువంటి మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిని సందర్శించెదరు కావున పై కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభిమానులు స్వచ్ఛందంగా తరలిరావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ రామ్ రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తెలియపరిచి ఉన్నారు. కావున అందరు నెల్లూరు కి తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశం లో పార్టీ సీనియర్ నేతలు పాల్గొన్నారు.

## యాంటి డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించిన సిఐ రాజేశ్వరరావు



**కావలిరూరల్, జులై29, ప్రభాతవార్త:** యాంటి డ్రగ్స్ వాడకంవల్ల సమాజంలో వచ్చే దుష్ పరిణామాలు ఆరోగ్య సమస్యలగూర్చి కావలి పట్టణంలోని ముసునూరు కస్తూరిబా గాంధీ విద్యాలయంలో కావలి రూరల్ పోలీస్‌స్టేషన్ సిఐ రాజేశ్వర్‌రావు మంగళవారం విద్యార్దులకు అవగాహన కల్పించారు ఈసందర్భంగ విద్యార్దుల నుద్దేశించి సిఐ మాట్లాడారు చాలామంది యువత సరదాగ మొదలుపెట్టిన ఈ అలవాట్లు వ్యసనంగామరి వారి భవిష్యత్‌ను నాశనంచేస్తుందని విద్యార్దులు అవగాహన కలిగివుండి అప్రమత్తంగ వుండాలని పిలుపునిచ్చారు. ఎలాంటి పదార్ధాలు డ్రగ్స్ కిందికి వస్తాయి వాటికి విద్యార్దులు ఏవిదంగ ఆకర్షితులౌతారు అనే అంశాలగూర్చి వివరించారు. యువత దేశానికి పట్టుకొమ్మలని వారు మంచి ఆలోచనలు కలిగివుండాలని సమాజాభివృద్ధికి తద్వార దేశాభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. యువత సరదాగ మొదలు పెట్టిన అలవాట్లు వ్యసనంగమారి వారి భవితను నాశనం చేస్తుందని అప్రమత్తంగ వుండాలని కోరారు. ఒక వ్యక్తి డ్రగ్స్‌కి అలవాటుపడితేమాన్పించడం చాలా కష్టమని డ్రగ్స్ వినియోగంవలన ఆవ్యక్తి ఏంచేస్తాడో అతనికే తెలియదన్నారు. మత్తులో నిద్రిస్తాడని క్రూరమైన ఆలోచనలు కలిగివుంటాడని తెలియ జేశాడు. విద్యార్దులు తమ పరిసరప్రాంతాలలో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు అనుమానం వచ్చిన, విక్రయి స్తున్నట్లు తెలిసిన పోలీసులకు సమాచారం అందించాలని అపుడుమాత్రమే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యపడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్ఐ, ఉపాద్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి యు-13 చెస్ ఛాంపియన్‌లుగా హేమల్ వర్షన్, కీర్తన




**నెల్లూరు సిటీ, జులై 29, ప్రభాతవార్త :** 27, 28వ తేదిలలో జిల్లా చెస్ అసోసియేషన్, రాయ్ చెస్ అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన నెల్లూరు జిల్లా స్థాయి అండర్ 13 బాలూరు, బాలికల చెస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో హేమల్ వర్షన్, కీర్తన బాల బాలికల విభాగంలో గెలుపొందారు. బాలుర విభాగంలో యజ్ఞేశ్వర్ రెడ్డి, బాలికల విభాగంలో కోవూరుకు చెందిన నాగ ఉజ్వలిత రెండోవ స్థానం సాధించారు. ఆగష్టు 2,3 న మచిలీపట్నం నందు జరుగు రాష్ట్ర స్థాయి యు 13 చెస్ ఛాంపియన్‌షిప్‌కు జిల్లా నుండి అధికారకంగా ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ పోటీలలు గెలుపొందిన క్రీడాకారులకు కళాలయ డైరెక్టర్ గూడూరు లక్ష్మి, ఆనం పద్మనాభ రెడ్డి, బహుమతులు అందజేసారు. ఆర్బిటర్ మౌనిక, విష్ణు, పరిశీలకుడు ఫీడే ఇన్స్ట్రక్టర్ అజీజ్ పోల్గొన్నారు. ఆగష్టు 3న జిల్లా స్థాయి యు 19 బాల బాలికల చెస్ ఛాంపియన్‌షిప్ ఎస్వీఎస్ఆర్ నెల్లూరు జిల్లా అధికారిక అండర్19 బాల బాలికల చెస్ ఛాంపియనిప్ 3 ఆగష్టు 2025 (ఆదివారం) నాడు, రాయ్ చెస్ అకాడమీ, పోగటోట, నెల్లూరులో నిర్వహిస్తున్నారు. ఈ పోటీలలో పాల్గొనదలిచిన క్రీడాకారులు తే.1.1.2006 తరువాత జన్మించి ఉండాలన్నారు. ఏపీ రాష్ట్ర అధికారిక చెస్ ఛాంపియన్‌షిప్‌కు మొదటి 4 స్థానాలు ఎంపిక చేయబడుతుందన్నారు.

## పి ఆర్ ఎన్ ఉన్నత పాఠశాలలో శుభదినతిది బోజన్



**కోవూరు జూలై 29 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం సప్తహ కార్యక్రమం సంద ర్భంగా శుభదిన బోజన్ తిధి భోజనం కార్యక్రమాన్ని పాఠశాల సైన్స్ ఉపాధ్యాయురాలు ఝాన్సీ రాణి ఏర్పా టు చేశారు తన కుమార్తె పుట్టినరోజు సందర్భాన్ని పుర స్కరించుకొని పాఠశాలలో ఉన్న 800 మంది విద్యా ర్థులకు అరటి పండ్లు పంపిణీ చేశారు ఈ కార్య క్రమ ంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదిత ‍రు లు ఉన్నారు .

## ఎమ్మెస్ ఎం ఇ రాంప్ వర్క్ షాప్ నేడు



**కోవూరు జూలై 29 ప్రభాతవార్త :** కోవూరు లోని మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ఎం ఎస్ ఎం ఈ రాంప్ అవగాహన శిక్షణ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీహరి రెడ్డి తెలిపారు ఈమెకు మంగళవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఈ సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలన్నారు ఈ సదస్సులో పరిశ్రమలపై అవగాహన సదస్సు ఉద్యమ వర్క్ షాప్ కూడా నిర్వహించడం జరుగుతుందని దీనిని వారు పూర్తిస్తాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు .

## నేడు పంగిలిలో ఎమ్మెల్యే పర్యటన



**రాపూరు, జూలై29ప్రభాతవార్త:** మండలంలోని పంగిలి గ్రామంలో బుధ వారం వెంకటగిరి ఎమ్మెల్యే కురు గోండ్ల రామకృష్ణ పర్యటించనున్నట్లు పెంచలకోన దేవస్థానం మాజీ చైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, రాపూరు మం డల యువ నాయకుడు చెన్ను అశోక్ రెడ్డిలు తెలిపారు. కూటమి ప్రభు త్వం వచ్చిఏడాది అయిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు ఏడాది కాలంలో అందించిన సంక్షేమ పథకాలను వివరి ంచే సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి కార్యక్రమాన్ని ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ నిర్వహిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే ఈ కార్యక్ర మానికి మండలం లోని తెలుగుదేశం పార్టీ నాయుకులు, బుత్ కన్వీనర్‌లు, కార్యకర్తలు హాజరు కావాలని వారు కోరారు.

## నెర్నూరులో పొలం పిలుస్తోంది



**చేజర్ల జులై 29 ప్రభాతవార్త :** చేజర్ల మండలం నెర్నూరు ,పాతపాడు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయా ధికారి పి.హిమబిందు పాల్గొని రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు. ఎడగారు వరి పంట వేసుకున్న రైతులు యూరియాను తక్కువ మోతాదులు పిచికారి చేయాలని కోరారు. వ్యవసాయాధికారుల సూచనల మేరకు మందులను పిచికారి చేయాలని సూచించారు. తక్కువ పెట్టుబడితో రైతులకు ఎక్కువ లాభం వచ్చే విధంగా సూచనలు అందించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## వచ్చిన అర్జీలపై పరిశీలన తహసిల్దార్ స్ఫూర్తి రెడ్డి



**కొడవలూరు, జులై 29, ప్రభాతవార్త :** మండల ప్రజలు స్థానిక తహసిల్దార్ కార్యాలయంకు సోమవారం జరిగిన ప్రజా వేదిక కార్యక్రమానికి హాజరై వారి సమస్యలను డిప్యూటీ తహసిల్దార్ విన్నితలు అందజేశారు. వచ్చిన అర్జీలను పూర్తి పరిశీలన చేసి పై అధికారులకు తెలియపరచి పరిష్కారం చేయడం జరుగుతుందని తహసిల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. ఫోన్ లైన్ ద్వారా వివరాలు తెలుసుకోగా ఆమె మాట్లాడుతూ ఇళ్ల స్థలాల కొరకు అర్జీలు వచ్చినట్లు ఆమె తెలియజేశారు. గ్రామ అధికారుల నివేదిక ప్రకారంగా పరిష్కారం పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. అదే విధంగా వీఆర్వోలకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ముందుగానే వృద్ధులకు, వికలాంగులకు, రేషన్ సరుకులు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

## ప్రజలకు ఉపాధి హామీ పనులు కల్పించాలి



**కొడవలూరు, జూలై 29 ప్రభాతవార్త :** మండలంలోని పాత వంగళ్ళు పంచాయతీ వడ్డీ పాలెం గ్రామంలో ఎన్నో ఏళ్ల నుండి పూడిపోయిన కాలువలకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి చొరవతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా సకాలంలో సాగునీరు అందిం చాలి రైతు బాగుండాలి. ఇలాంటి సమస్య లపై ఎన్ఆర్‌జిఏఎస్ అధికారులు కాలువలో పూడికతీత వేగవంతంగా చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు వల్లెపు కుమారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయంటే రాష్ట్ర ప్రభుత్వం, విపిఆర్ ఫౌండేషన్, కన్స్ట్రక్షన్ అని కొనియాడారు. మంచి మనసున్న విపిఆర్ దంపతులను కోవూరు నియోజ కవర్గం, నెల్లూరు జిల్లాకు దేవుడిచ్చిన వరమన్నారు. గ్రామ, మండలంలో సమస్యలు ఉన్నాయి అని ఎమ్మెల్యేకి తెలిపిన వెంటనే పరిష్కారం చేయడం, ఆర్థికంగా ప్రతి కుటుంబంలో సమస్యలను తెలుసుకుని ఆదుకోవడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. నన్నం వెంకట్రావు, వడ్లమూడి నరేంద్ర, వల్లపు వెంక టేశ్వర్లు పాల్గొన్నారు.

## మెడికల్ ఆఫీసర్‌కు ఘన సన్మానం



**నెల్లూరు, జులై 29, ప్రభాతవార్త-వైద్యం :** నెల్లూరు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని ప్రసూతి, చిన్న పిల్లల విభాగంలో మెడికల్ ఆఫీసర్‌గా సేవలందిస్తూ బదిలీపై వెళ్తున్న డాక్టర్ వై.వెంకటేశ్వర్లును జీజీహెచ్‌లో వైద్య బృందం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి వి.సుజాత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయ ఏవో నిశాంత్, ఏపీ హంస జిల్లా అధ్యక్షులు సీహెచ్ సుధాకరరావు, పీపీ యూనిట్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ శేషమ్మ, డాక్టర్ శ్రీరామ్ కుమార్, పరిమళ, ఉష, సుకన్య, మంజరి, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

